ఈనాడు
epaper.eenadu.net

# 19, 20 తేదీల్లో
# వికీమీడియా టెక్నాలజీ సమ్మిట్

ఈనాడు, హైదరాబాద్: ట్రిపుల్‌ఐటీ-హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీలలో వికీమీడియా టెక్నాలజీ సమ్మిట్-2021 నిర్వహించనున్నారు. భారతీయ భాషల్లో వికీపీడియాను బలోపేతం చేసేందుకు ట్రిపుల్ ఐటీ నేతృత్వంలో ఇండిక్‌వికీ ప్రాజెక్టు చేపట్టారు. దీనికి వర్సిటీ ఆచార్యుడు ప్రొ.వాసుదేవవర్మ నేతృత్వం వహిస్తున్నారు. ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణ, సాంకేతిక సాధనాల వినియోగం తదితర అంశాలపై చర్చించేందుకు ఆయా తేదీల్లో ఆన్‌లైన్‌లో సదస్సు నిర్వహించనున్నారు.

Date : 17/11/2021 EditionName :
TELANGANA( HYDERABAD )
PageNo :